
వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో చిన్నారులతో బతుకమ్మ ఆడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త


మహాంకాళికాదేవి రూపంలో అన్నోజిగూడ గాయత్రీ అమ్మవారు


శ్రీ లక్ష్మీ దేవీ రూపంలో దర్శనమిచ్చిన గడిమైసమ్మ తల్లి

## ఎన్నెన్ని రూపాలో మాయమ్మ! 3

- వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
- దుర్గమ్మ దర్శనానికి బారులు తీరుతున్న భక్తులు


మేడ్చల్‌లో కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

## రామ రామ ఉయ్యాలో ..

అలిగిన బతుకమ్మను భక్తిశ్రద్ధలతో కొలిచిన మహిళలు
గౌరమ్మ అలక తీరాలని ప్రార్థిస్తూ ఆటపాటలు 3

నేడు వేపకాయ బతుకమ్మ




మేడ్చల్ కలెక్టరేట్ వద్ద బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా అధికారులు


వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న యూనివర్శిటీ సిఇఒ నీలిమ తదితరులు

## ఫలక్‌నామాకు 'బాంబు' హెచ్చరికలు

-డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు న
- గంటపాటు నిలిపివేత

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: హైదరాబాద్‌కు రైలులో చొరబాటుదారులు వస్తున్నారన్న సమాచారంతో ఆర్‌పిఎఫ్, రాచకొండ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఉగ్రవాదుల కదలికల నేపథ్యంలో ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా అందిన సమాచారంతో మేడ్చల్ జిల్లా రైల్వేస్టేషన్‌లో శుక్రవారం ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌ను గంటసేపు ఆపి తనిఖీలు జరిపారు. హౌరా ఎక్స్‌ప్రెస్‌లో బాంబు పెట్టి ఉగ్రవాదులు వస్తున్నారని ఓఆగంతకుడు ఆర్‌పిఎఫ్ పోలీసులకు ఫోన్ చేయడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. బాంబు, చొరబాటుదారుల సమాచారంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. హౌరా నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌ను ఇక్కడ నిలిపివేసి 26 బోగీలను డాగ్‌స్క్వాడ్ ద్వారా తనిఖీ చేశారు. సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వేభద్రతా దళం (ఆర్‌పిఎఫ్) ఇన్‌స్పెక్టర్ రాకేశ్‌మీనా ఆధ్వర్యంలో సిబ్బంది హుటాహుటిన ఘట్‌కేసర్ చేరుకొని రైలును తనిఖీ చేశారు. రాచకొండ అదనపు సీపీ వెంకటరణ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, సిబ్బంది రైల్వేస్టేషన్‌లో బందోబస్తు ఏర్పాటు చేసి తనిఖీలు జరిపారు. ఉదయం 9:55 గంటల నుంచి 10:53 గంటల వరకు రైలులో పోలీసులు తనిఖీ చేసి బ్యాగేజీలు, వస్తువులను పరిశీలించారు. రైలులో ఏలాంటి బాంబు లేదని, తీవ్రవాదులు లేరని నిర్ధారణ కావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.


నవాబుపేట్ మండలంలో మూసీవాగు పొంగిపొర్లడంతో దెబ్బతిన్న పంట పొలాలు

## మాయదారి వాన..

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి
-వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ 3

# మళ్లీ ముంచేసింది

-రెండు రోజులుగా ముసురు
- వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలు అతలాకుతలం
-కాగ్నా, కాకరవేణి, మూసీ నదుల పరవళ్లు
- పలు రహదారులపై రాకపోకలు బంద్

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : భారీ వర్షాలు మరోసారి జిల్లాను అతలాకుతలం చేశాయి. గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకూ ఎడతెరపి లేకుండా కురియడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో ఉన్న కాగ్నా, కాకరవేణి, ఈసీ, మూసీ నదులు ఉప్పొంగి ప్రవహించాయి. ఇక్కడ పుట్టిన ఈసీ, మూసీ నదులు జంట నగరాలకు మంచినీటిని అందించే హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లలో కలుస్తాయి. నదులు ఉధృతంగా ప్రవహించడంతో మార్గాలలో రాకపోకలు నిలిచిపోయాయి. కృష్ణానదిలో కలిసే కాగ్నా, కాకరవేణి నదులు కూడా ఉగ్రరూపం దాల్చడంతో తాండూరు, యాలాల, బషీరాబాద్, ధారూరు ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడింది. పరిగి నుంచి వికారాబాద్ వెళ్లే రహదారిలో నస్కల్ వద్ద కత్వా ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ధారూరు మండలం నాగారం వెళ్లే రహదారిలో తరిగోపుల వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నీటి ప్రవాహంతో నిండిపోయింది. దానివల్ల బస్సులు, ఇతర వాహనాలను నిలిపివేశారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగర ప్రాంతాల వారు రెండు, మూడు రోజుల పాటు అనంతగిరి పర్యాటక ప్రాంతానికి రావద్దని సూచించారు. ట్రెక్కింగ్ కూడా చేయవద్దన్నారు. కోటపల్లి, జుంటుపల్లి, లక్నాపూర్ ప్రాజెక్టులు ప్రమాదస్థాయికి చేరుకున్నాయి. నెలరోజుల క్రితమే ఈ మూడు మధ్య తరహా ప్రాజెక్టులకు పూర్తిస్థాయి నీటిమట్టం చేరిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి నీటి ప్రవాహం పెరగడంతో పర్యాటలను ప్రాజెక్టుల వద్దకు అనుమతించడం లేదు. ధారూరు నుంచి నాగసమందర్ మార్గం కూడా మూసివేశారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, తాండూరు అసెంబ్లీ నియోజకవర్గాలలో చెర్వులన్నీ నీటితో కళకళలాడుతుండగా పలుచోట్ల జలవనరులు ప్రమాదస్థాయికి చేరుకున్నాయి. జిల్లాలో ఇప్పటికే పలు పంటలు నష్టపోగా, ప్రస్తుత వర్షాలకు కంది, పత్తి పంటలపై తీవ్ర ప్రభావం చూపెట్టవచ్చని రైతులు ఆందోళన చెందుతున్నారు.


వరద ఉధృతిని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్‌పి నారాయణరెడ్డి


ఉధృతంగా ప్రవహిస్తున్న కాగ్నా

## పోటెత్తిన పెద్దవాగు

కద్మూరు వద్ద రాకపోకలు బంద్
మంచన్‌పల్లి వద్ద బ్రిడ్జిపైనా వాహనాలకు అంతరాయం
పరివాహక ప్రాంతంలో నీట మునిగిన పంటలు


పూడూరు మండలం మిట్టకంకల్ బ్రిడ్జి వద్ద వరద ఉధృతి దృశ్యం

# ఫస్ట్ జడ్పీ ఫైట్




ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లా, మండల పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్ జారీకి రంగం సిద్ధమైంది. గ్రామపంచాయతీ,

**20 మండలాలకు 227 ఎంపిటిసి సెగ్మెంట్లు**
**20 జడ్పిటిసి స్థానాల్లో ఎన్నికలు**
**ఏర్పాట్లు పూర్తి చేసిన యంత్రాంగం**
**నియోజకవర్గాల వారీ ఓటర్ల జాబితాలు సిద్ధం**

మున్సిపల్ కంటే ముందుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలనే నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక స్థానాల ఓటర్ల జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఏ క్షణమైనా జీవో జారీ కావచ్చని అధికారులు ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. 20 మండలాలకు 20 జడ్పీటీసీ స్థానాలకు, 227 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. కొత్తగా నమోదైన ఓటర్ల జాబితా ప్రకారం 6,98,472 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 3,43,718 మంది పురుషులు ఉండగా 3,54,738 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అంటే 10 వేల మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది వరకు కోటపల్లి, బంట్వారం మండలాలకు కలిపి ఒక్కరే జడ్పీటీసీ ఉండగా ఈసారి రెండిటికీ ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లాలో కొత్తగా ఏర్పడిన దుద్యాల మండలానికి కూడా జడ్పీటీసీ రానున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ సీటుపై దాదాపు అన్నివర్గాల లీడర్లు కన్నేశారు. ఎక్కువగా జనరల్ అభ్యర్థుల మధ్య పోటీ నెలకొన్నది. అయితే, ఈసారి బీసీకి రిజర్వు చేయవచ్చనే ప్రచారం సాగుతోంది. 2001లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్‌ను బీసీకి కేటాయించిన తర్వాత వరసగా మూడుసార్లు జనరల్ మహిళకు కేటాయించారు. జనరల్ లేదా జనరల్ మహిళ, ఎస్సీ రిజర్వుకు కేటాయించవచ్చని ఊహాగానాలు వచ్చినా బీసీ జనరల్ చేయవచ్చని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి. అయితే, బీసీలలో చైర్మన్ అభ్యర్థుల కొరత కూడా నెలకొన్నది. కొంత మంది అభ్యర్థులు పోటీకి ఆసక్తికి చూపెడు తున్నా అధిష్టానం విముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తున్నది. బడా ప్రజాప్రతినిధులు కూడా తమ అభ్యర్థుల మిగతా 3లో



## ఐలమ్మ పోరాటాలు స్ఫూర్తిదాయకం

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ 4

## చేవెళ్ల మున్సిపాలిటీకి మహర్దశ

అభివృద్ధి పనులకు రూ. 25 కోట్లు మంజూరు
ఎమ్మెల్యే కృషి ఫలితం..



చేవెళ్ల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : చేవెళ్ల మున్సిపాలిటీకి మహర్దశ పట్టనుంది. పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి రూ.25 కోట్లు నిధులు మంజూరయ్యాయి. స్థానిక ప్రజల ఆకాంక్షల మేరకు ఎమ్మెల్యే కాలే యాదయ్య నిధుల మంజూరు కోసం విశేషంగా కృషి చేశారని చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిధుల వివరాలను వెల్లడించారు. చేవెళ్ల అభివృద్ధికి గత 15 రోజుల్లో సుమారు 25 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత ఎమ్మెల్యేకు మాత్రమే దక్కిందన్నారు. చేవెళ్ల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. మొదట విడతగా చేవెళ్ల మండల కేంద్రంలోని సిసి రోడ్లు, స్ట్రీట్ లైట్స్‌లకు మిగతా 3లో

## రుణమాఫీ కోసం సిఎంతో చర్చిస్తా

**ఎంపి రాజేందర్ హామీ**

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: రైతులకు సేవలు అందించేందుకు పనిచేస్తున్న సహకార సంఘాలలో అవినీతికి ఆస్కారముండకూడదని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం 45వ సర్వసభ్య సమావేశం శుక్రవారం నారాయణగార్డెన్స్‌లో జరిగింది. సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఎంపీ రాజేందర్ మాట్లాడుతూ సొసైటీలో అవకత వకలు జరిగితే సంబంధిత అధికారి బాధ్యత వహించాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఋణమాఫీ చేయడంలో ఆలస్యం జరిగిందని రైతులు ఆవేదన చెందుతున్నారని గత 16 రోజులుగా రిలేనిరాహారదీక్షలు నిర్వహించడం బాధాకర మన్నారు. గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాలలో సహకార సంఘాలు బాగా పనిచేస్తున్నాయని కేంద్ర ప్రభుత్వ పథకాలను వంద శాతం వినియోగించు కుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అవినీతి కారణంగా పలు సహకార బ్యాంకులు దివాలా తీసి మూతపడుతున్నాయని, మిగతా 3లో

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

-ఇళ్ల స్థలాల సందిగ్ధతపై న్యాయ నిపుణులతో సమాలోచనలు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సానుకూలంగా ముందుకు వెళ్తోందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరులోని శుభం కన్వెన్షన్ హాలులో శుక్రవారం జరిగిన రంగారెడ్డి జిల్లా టి.డబ్ల్యూ.జె.ఎఫ్ (తెలంగాణా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్) జిల్లా మూడవ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వృత్తిదారులు కావడంతో వారి సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని మంత్రి తెలిపారు. ఇళ్ల స్థలాల కేటాయింపు, విద్యార్థుల ఫీజు రాయితీలు, ఆరోగ్య భద్రత వంటి అంశాలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఇళ్ల స్థలాల విషయంలో సుప్రీంకోర్టు తీర్పుతో ఏర్పడిన సందిగ్ధతపై న్యాయ నిపుణులతో సమాలోచనలు జరుగుతున్నాయని, జర్నలిస్టులకు న్యాయం చేసే మార్గంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీధర్ బాబు తెలిపారు. సమాజ మార్పు కోసం విలువలతో కూడిన జర్నలిజం అవసరం. ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని మంత్రి సూచించారు. కలం శక్తి ముందు ఎవరూ నిలవలేరని, కలం వల్ల ఎన్నో ప్రభుత్వాలు కూలిపోగా, కొత్త ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ఉదాహరణలు చరిత్రలో ఉన్నాయని ఆయన గురుచేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా జర్నలిస్టులు పని చేస్తూ, ప్రభుత్వ దృష్టికి రాని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రి అన్నారు. జీతభత్యాలు లేకపోయినా, కుటుంబాలు కష్టాల్లో ఉన్నా కేవలం సమాజ మార్పు కోసం కలం పట్టి మిగతా 3లో



రంగారెడ్డి జిల్లా టి.డబ్ల్యూ.జె.ఎఫ్ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

## చిన్నారుల భవిష్యత్ చాలా ముఖ్యం

బోధన, పోషణలో నాణ్యతకు ప్రాధాన్యత
పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి
మౌలిక వసతులపై తక్షణ చర్యలు
అంగన్‌వాడీ నిర్వాహకులకు అదనపు కలెక్టర్ ఆదేశం 3


శామీర్‌పేటలో అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న రాధిక గుప్త

## వైన్ షాపుల దరఖాస్తు రుసుం రూ.3లక్షలు

**అక్టోబరు 18 వరకూ గడువు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా 2025-2027 సంవత్సరానికి గాను కొత్త వైన్స్ షాపుల లైసెన్స్ కోసం అక్టోబరు 18వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రతి దర ఖాస్తుకు 3లక్షల రూపాయలు రుసుం చెల్లించి సమర్పించాల్సి ఉంటుందని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ తెలంగాణ హైదరాబాద్ షాపుల మిగతా 3లో

# ఐలమ్మ జీవితం మహిళలకు ఆదర్శం



ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ మనుచౌదరి, అధికారులు నివాళులర్పిస్తున్న దృశ్యం

### మేడ్చల్ కలెక్టరేట్‌లో ....

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కలెక్టరేట్‌లో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డిఆర్‌ఓ జెఎల్‌బి హరిప్రియ, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఝాన్సీ రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి జి.వినోద్‌కుమార్, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, పలువురు అధికారులు, ఉద్యోగులు, బిసి సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### నందిగామలో..

**నందిగామ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** నిజాం నిరంకుశ పాలనపై తిరగబడ్డ తెలంగాణ నిప్పుకనిక చిట్యాల ఐలమ్మగారి జయంతి వేడుకలను నందిగామ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. నంది గామ గాంధీచౌక్ వద్ద తెలంగాణ వీరవనిత ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలంగాణ పోరాట యోధు రాలు, ఐలమ్మ జీవితం నేటితరం మహిళలకు ఆదర్శమని బిజెపి జిల్లా నాయకులు దేపల్లె అశోక్ గౌడ్, షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ సి నర్సింహులు, నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణలు కొని యాడారు. ఈ వేడుకల్లో బోర్ర బంటు, కేశమోని ఆంజనేయులు యా దవ్,



పూడూరులో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

యాదగిరి, బాల్ రాజ్, చెన్నయ్య, విశ్వనాథ్, స్వామి, తడకల జంగయ్య తదితరులు ఉన్నారు.

### పూడూరులో..

**పూడూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మసేవలు మరువరానివని పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా పూడూరు మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకోసం పోరాటం చేసిన ఐలమ్మ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తాజు



ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు

ద్దీన్, రాంచెంద్రయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

### మంచాలలో ..

**మంచాల సెప్టెంబర్26 ప్రభాతవార్త :** చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు మంచాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల పల్లి భాస్కర్ మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా, భూ స్వాములకు, దేశముఖ్ లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఎర్ర జెండా చేత పట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు నేడు భూమి ఉంది అంటే నాటి పోరాటమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో



నివాళులర్పించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

ప్రజా సంఘాల అధ్యక్షులు కంబాల పల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు పల్లాటి యాదయ్య, బిక్షపతి, శ్రీను, అశ్వల బాలరాజ్, ఆకారం క్రిష్ణ, యాదయ్య, శ్రీనివాస్, నరేష్, ముత్యాలు, వంశీ, గడ్డం గణేష్, ఉబ్బల బాషా, గడ్డం జంగయ్య, రమేష్, మాచర్ల అనిల్, చత్రపతి, మలిగా లింగం, మొగిలి మహేష్, శ్రీను నాయక్, లొంగారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్లలో...

**చేవెళ్ల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** యువత చాకలి ఐలమ్మ చరిత్రను స్మరించుకోవాలని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆమె విగ్రహనికి పూలమాలలువెసి నివాళులర్పించిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య. ఈ సందర్బంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటం చరిత్ర తెలంగాణకు గర్వ కారణమన్నారు. ప్రతి ఒక్కరు అమె పోరాటంను అదర్శంగా తీసుకోవాలన్నారు. యువత అమె ధైర్యసాహసాలను అవర్చుకోవాలన్నారు. సమాజికంగా వెనుకబడిన వారు



నివాళులర్పిస్తున్న నేతలు

ఎవరైన అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన వీరవణీతన్నారు.

రైతుల భూముల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం ఛైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ అగిరెడ్డి, నాయకులు మదుసూదన్‌రెడ్డి, తాళ్ల కిరణ్‌గౌడ్, క్రిష్టా, విగ్నేష్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

### షాబాద్‌లో..

**షాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** స్ఫూర్తి దాయకం చాకలి ఐలమ్మ జీవితమని మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాక్లెట్ విముక్తి కోసం ఆమె తన జీవితాన్ని త్యాగం చేసి భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు.

మేడ్చల్‌లో నివాళులర్పించిన నేతలు



ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్, మాజీ సర్పంచ్ కల్వకొలు వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు దండు రాహుల్, జిల్లా రజక సంగం అధ్యక్షులు గడ్డం చంద్రయ్య, బీజేపీ మాజీ అధ్యక్షులు లంబాడి కిరణ్, ఉపాధ్యక్షులు జక్కని శేఖర్, నాయకులు లంబాడి రాము, జక్కని హరికుమార్, శ్రీశైలం, రామ్మోహన్, శ్రీకాంత్, శివ, మల్లేష్, శివ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్‌లో ..

**మేడ్చల్, సెప్టెంబర్ 26. ప్రభాతవార్త :** తెలంగాణ ముద్దుబిడ్డ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని మేడ్చల్‌లో బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆమె విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నిర్మూలన కోసం దొరల అణచివేతకు వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఒక ప్రేరణాస్వరూపిణి అని, ఆమె ఆత్మస్ఫూర్తి ప్రతి బహుజన నాయకుడికి దిశానిర్దేశం చేయాలని, ఇలాంటి వీరవనితల వల్లే మన సమాజం ముందుకు సాగిందని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, ఆ మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, నాయకులు వంశీధర్ రెడ్డి, గౌలి కర్ మహేష్, మజ్దూర్ సంఘ్ నాయకుడు హరిబాబు రెడ్డి, మున్సిపల్ నాయకులు మామిడ్ల నర్సింగ్‌రావు, సాకర్ బోయిన వెంకటేష్, పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



నివాళులర్పిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, తదితరులు

### మేడ్చల్ మునిసిపల్ కార్యాలయంలో ..

**మేడ్చల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ కారిణి, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ కమీషనర్ చంద్ర ప్రకాష్‌రెడ్డి మేడ్చల్ మునిసిపల్ కార్యాలయం లో చాకలి ఐలమ్మ గారి చిత్ర పఠానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. మహిళల సాధికారతకు ప్రతీక ఐలమ్మ అని, ఆమె ఆశయాలను నేటి తరానికి తెలియజెయ్యడం మన బాధ్యత అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధురాలు ఐలమ్మ గారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### మూడుచింతలపల్లిలో ..

**శామీర్‌పేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మూడుచింతలపల్లిలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగ ఆమె చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, మాజీ సర్పంచు జామ్ రవి, మాజీ ఎంపిటిసి పి.నాగరాజు, పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపాల్టీ కేంద్రంలోని వీరారెడ్డి చౌరస్తా వద్ద వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కోసం పోరాడిన చాకలి ఐలమ్మ సేవలు ప్రశంసనీయమని, ఆమె ఆశయ సాధన కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ వీరనారిగా రాణించి చరిత్రలో నిలిచారని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతపల్లి మున్సిపాల్టీ కమిషనర్ పవన్‌కుమార్, ఎంసిపల్లి మాజీ సర్పంచు జామ్ రవి, మాజీ ఎంపిటిసి పి.నాగరాజు, మాజీ వార్డుసభ్యులు వేణుగోపాల్‌రావు, రాజేంద్రప్రసాద్‌గౌడ్. యాదగిరి, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు నర్సింలు, ర్యాకల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు చెక్కల నర్సింలు, ఇర్మయ్య, శ్రీను. రజక సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బాల్‌రాజ్, సంఘ సభ్యులు నాయకులు చిన్న, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

### రంగారెడ్డి జిల్లాలో..

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ... వీరనారి చాకలి ఐలమ్మ క్రిష్టాపురం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లాలో జన్మించిందని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలని, నిజాం పాలన సమయంలో విస్నూర్ దేశ్ ముఖ్ కి వ్యతిరేకంగా హక్కులకై పోరాటం చేసిందని, దోపిడి, పిడనలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధురాలు అని తెలిపారు. ఐలమ్మ ధైర్యం, తెగువ చూపుతూ రాజాకార్ల గుండెల్లో భయం పుట్టించిందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు, అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ.సునీల్, బీసీ వెల్ఫేర్ అధికారి కేషరామ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న అంజాద్

### హెడ్‌కానిస్టేబుల్ అంజాద్‌కు అభినందనలు

**తాండూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** దేవీ నవరాత్రుల్లో తాండూరు పట్టణంలో ముస్లిం భక్తుడు అన్నవితరణ కార్యక్రమం చేపట్టడం పట్ల సర్వత్రా హర్షాతిరేకలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో క్రైమ్ పార్టీ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అంజాద్ గురువారం రాత్రి గుమాస్తానగర్ కాలనీలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గండ్వీడ్ మండలం అంచన్‌పల్లి గ్రామానికి చెందిన అంజాద్ చిన్న నాట నుంచే హిందూముస్లీం తేడాలు లేకుండా పెరిగారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పేదవర్గాలకు తనవంతు సహాయం చేస్తున్నారు. అంజాద్ సతీమణి ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తూ పేద విద్యార్థులకు సహాయం చేయడం గమనార్హం. ప్రతియేటా గణేష్ ఉత్సవాల్లో స్వగ్రామంలో తనవంతు పాత్ర కీలకంగా నిర్వహిస్తారు. ఎప్పటిలాగే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తాండూరు పట్టణంలోని గుమస్తానగర్‌లో అన్న వితరణ కార్యక్రమం చేపట్టడం విశేషం. వివిధ పార్టీల యువకులు, కాలనీ వాసులు అంజాద్‌ను ఘనంగా సత్కరించారు. కుల, మతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ సోదరభావంతో ముందుకు రావాలని స్థానికులు కోరారు.



నందిగామలో దుర్గమాత పూజల్లో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

### యువత ఆధ్యాత్మిక చింతన పెంచుకోవాలి

**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**

**నందిగామ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** లోక కళ్యాణం కోసం అవతరించిన ఆదిపరాశక్తి, మహాశక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి అమ్మ వారిని వేడుకున్నారు. గురువారం రాత్రి నందిగామ మండల కేంద్రంలో శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కో రోజు ఒక్కో అవతారంలో భక్తులకు దర్శన మిచ్చే అమ్మ వారు చెడుపై మంచి సాధించే విజయంగా భావించాలన్నారు. భావి భారత భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని, చెడు దారిన పయనిస్తున్న యువత మేల్కొని ఆధ్యాత్మిక చింతన వైపు పయనించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ పూజల్లో నందిగామ శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు సార రవికుమార్, శ్రీహరి గౌడ్, చంద్రశేఖర్ ,వెంకటేష్, శివ గౌడ్, ఉప్పు రాజు, బొర్రబంటు, సూరిగౌడ్, బి ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్‌లో ఉత్సాహంగా కూచిపూడినృత్యం

**బహుమతుల అందజేత**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో కళాకారులతో కూచిపూడి నృత్య ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. సద్దుల బతుకమ్మ-దసరా సంబరాలలో భాగంగా గురుకుల్‌లో జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు-మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ సమక్షంలో జేసీఎస్ఎస్ సభ్యులు దంతాల లావణ్య అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కళాకారులు తమ నృత్య ప్రతిభతో అలరించి అందరిని ఆకట్టుకున్నారు. కూచిపూడి నృత్య కళాకారులకు యాదగిరియాదవ్ చేతుల మీదుగా బహు మతులు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బర్ల శశికళ దేవేందర్, బేతాల నర్సింగ్‌రావు, నాయకులు బర్ల రాధాకృష్ణ, కేశవపట్నం అంజనేయులు, దంతాల వెంకటయ్య, శశిధరణ్, సార శ్రీనివాస్‌గౌడ్, రాంచందర్‌యాదవ్, వీరేందర్‌యాదవ్, శివరాత్రి సురేశ్, రమేశ్‌యాదవ్, రాంమోహన్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

### ధారూర్ ఎంపీఓకు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు



అదనపు బాధ్యతలు స్వీకరించిన షఫీ ఉల్లాఖాన్

**ధారూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరసింహులు మెడికల్ లీవ్‌లో వెళ్లారు. ఆయన స్థానంలో ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్‌కు ఎంపీడీఓగా(ఎఫ్ ఏ సి, ఫుల్ అడి షనల్ చార్జ్)శుక్రవారం అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఉన్నతాధి కారులు ఉత్తర్వులు జారీ చేశారు.



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్‌అర్

**దోమ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మండలం బొంపల్లి గ్రామము బొంపల్లి తండాకు చెందిన నలుగురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.1.70లక్షల విలువ గల చెక్కులను శుక్రవారం నాడు పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్‌అర్ మాట్లాడుతూ పేదల ఆరోగ్య రక్షణలో సీఎం సహాయనిధి ఒక వరమని, అనారోగ్యంతో బాదపడుతున్న నిరుపేదలకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్‌రెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతిరెడ్డి, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బొంపల్లి బొంపల్లి తాండా కాంగ్రెస్ నాయకులు రాము, మాల్‌రెడ్డి, బాల్‌రాజ్, శేఖర్, ఇంత్యాజ్, రమేష్, కలీం, హైమద్, బసీర్, వెంకట్, హరిలాల్, గోపాల్, యాదయ్య, నర్సింలు, భీమయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కి పాల్పడితే చట్టపరమైన చర్యలు: సీఐ

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని ఘట్‌కేసర్ ఇన్స్‌పెక్టర్ ఎం.బాలస్వామి సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఘట్‌కేసర్ సీఐ బాలస్వామి, ఎస్ఐ శేఖర్‌లు హాజరై విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కల్గే దుష్ప్రభావాలపై తెలియజేశారు. కళాశాలలో సీనియర్లు, జూనియర్లు సాను కూలంగా, స్నేహపూర్వకంగా ఉండేందుకు పరస్పర గౌరవం, క్రమశిక్షణ, భాధ్యత అవసరమని వారు పేర్కొన్నారు. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా నిలిచి ర్యాగింగ్ రహిత కళాశాలలను నిర్మించుకోవడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ప్రిన్సిపాళ్లు డా.కె.శ్రీనివాస్‌రెడ్డి, డా.ఎస్. శ్రీనాథ్ కాశ్యప్, సీఏఓ జి.నాగరాజు, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాతల సహకారం అభినందనీయం

**సొసైటీ ఛైర్మన్ మంజుల రెడ్డి**

**నందిగామ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** అందరి సహకారంతో మేకగూడ పాలకమండలి అభివృద్ధి చేసిన రైతులను మేకగూడ పిఏసిఎస్ ఛైర్మన్ కంకంటి మంజులా రెడ్డి అభినందించారు. నందిగామ మండలం మేకగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో జరిగిన మహాజనసభలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించిన రైతులను అభినందిస్తూ సన్మానించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో సొసైటీ రూ.1 కోట్ల 54 లక్షల లాభాన్ని అర్జించించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో యేన్నం బలవంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, యాదయ్య, రైతులు కంకంటి అనంతరెడ్డి, దామోదర్ రెడ్డి, అజీమ్, గోవర్ధన్ రెడ్డి, వనం బాల్ రెడ్డి, అరటి మల్లేష్, భీమయ్య, శంకర్ నాయక్, సీఈఓ వినయ్ కుమార్, యాదయ్య, మోహన్ తదితరులు ఉన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా వృద్ధి చెందాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువకులు స్వయం ఉపాధిని పొందుతూ నలుగురికి పనికల్పించాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో శక్రవారం వారు శ్రీ బేకరీని ప్రారంభించారు. మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్ ఆధ్వర్యంలో నూతనంగా బేకరీ ఏర్పాటు చేయగా సుధీర్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్‌లు విచ్చేసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వాహకులు నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి, మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, సహకార సంఘం మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్‌పై నుండి పడి వలస కార్మికుడు మృతి

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 26, ప్రభాత వార్త:** ప్రమాదవశాత్తూ నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌పై నుండి వలసకూలీ పడి మృతి చెందిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ అనురాగ్ యూనివర్శిటీలో శుక్రవారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. ఛత్తీస్‌గంఢ్ రాష్ట్రం రాజ్‌నందగావ్‌కు చెందిన దేవదాస్ (20) అనే వలస కూలీ అనురాగ్ యూనివర్శిటీలో నూతనంగా నిర్మిస్తున్న భవననిర్మాణ పనుల్లో కూలీగా పనిచేస్తున్నాడు. రాత్రి సమయంలో ఫోన్ మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న భవంతిపైకి వెళ్లి ప్రమాదవశాత్తూ బిల్డింగ్‌పై నుండి కిందపడి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఉదయం తోటి కార్మికులు చూడగా దేవదాస్ మృతి చెంది పడిఉన్నట్లు తెలిపారు. దీంతో తోటి కార్మికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.



మూడుచింతలపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

## ఎంసిపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**శామీర్‌పేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మూడుచింతపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆ తరువాత మొక్కలను బిజెపినాయకులు నాటారు. శుక్రవారం మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాంగణంలో బిజెపి మండల అధ్యక్షులు టి.నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్, మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.

దీనికి జిల్లా బిజెపి అధ్య క్షులు బుద్ది శ్రీనివాస్ విచ్చేసి స్వచ్ఛభారత్, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొ న్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం కార్య క్రమంలో భాగంగా స్వచ్ఛభారత్, మొక్కలు నాటే కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, ఎంసిపల్లి మండల బిజెపి అధ్యక్షులు టి.నరేందర్‌గౌడ్, జిల్లా కిసాన్‌మోర్చ ఉపా ధ్యక్షులు నరేందర్‌రెడ్డి, ఎస్టీమోర్చ జిల్లా అధ్యక్షులు కె.సుధాకర్‌నాయక్, సీనియర్ నాయకులు రవీందర్, సుదాకర్, జాము, శ్రీశైలం, శ్రీకాంత్‌రెడ్డి, డి.మహేశ్, పరమేశ్‌గౌడ్, ఎం.కల్యాణి, పి.మహేశ్, వై.బాబు, రవి, బాబు, నాగరాజు, వీరేశ్‌నాయక్, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, ఆరోగ్యకేంద్రం వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కీలకం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘాలు కీలకంగా వ్యవ హరించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి 2 బిహెచ్‌కె సముదాయం 8వ బ్లాక్ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం 8వ బ్లాక్ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో సమస్యల పరిష్కారంలో ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు సంక్షేమ సంఘం సభ్యులు వారధిగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో 8వ బ్లాక్ నూతన చైర్మన్ సౌమ్య, వైస్ చైర్మన్ దమయంతి, ప్రధాన కార్యదర్శి తస్లీమ్ బేగం, కోశాధికారి ప్రమీల, సభ్యులు అమ్ములు పాల్గొన్నారు.

## బతుకమ్మ మెట్ల పనులను పర్యవేక్షించిన కావలి గణేష్

**దుండిగల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** దుండిగల్ గ్రామ పరిధిలోని చిన్న దామరా చెరువు వద్ద బతు కమ్మ పండుగను పురస్కరించుకుని నిర్మిస్తున్న బతుకమ్మ మెట్ల పనులను ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పండుగకు తక్కువ రోజు లు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో, ఆయన కాంట్రాక్టర్ తో ఫోన్ ద్వారా మాట్లాడుతూ పండుగ రోజున మహిళలు ఇబ్బందులు పడకుండా ఉండేలా మెట్ల నిర్మాణం, చెరువు పరి సరాల అభివృద్ధి పనులు తక్షణమే వేగంగా పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ సాంస్కృతిక గౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, అలాంటి పండుగను ప్రజలు ఆనందంగా జరుపుకునేందుకు అవసరమైన మౌలిక సదుపా యాలను సమయానికి సిద్ధం చేయాలన్నారు. చెరువు పరిస రాల్లో శుభ్రత, మెట్లు, విద్యుత్ లైట్లు, మహిళలకు వసతులు వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఆయా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దొంతి మహేష్ ముదిరాజ్, పోతారం మల్లేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అలయ్ బలయ్ వేడుకలకు హాజరు కావాలి : బండారు విజయలక్ష్మి

**అడ్డగుట్ట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పేలా నిర్వహించే అలయ్, బలయ్ కార్యక్ర మానికి హాజరు కావాలని కోరుతూ మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాద వ్‌కు అలయ్,బలయ్ చైర్ పర్సన్ బండారు విజయ లక్ష్మి తలసానికి ఆహ్వాన పత్రికను అందజేశారు. వచ్చేనెల 3న నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నేతృత్వంలో జరిగే వేడుకలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి తదితరు లు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించాలి

**నిజాంపేట్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** నిజాంపేట్ బండారి లేఅ వుట్ శ్రీరాములు కుంటలో వినాయక చవితి సందర్భంగా జరిగిన వినాయకులను తొలగించకపోవడంతో వా టి కెమికల్స్ తో అందులోని లక్షల రూపాయల చాపలు మరణించాయని ముదిరాజ్ సంఘం నాయకులు వాపోయారు. సంఘటనకు మొత్తానికి కారణం మున్సిపల్ కార్పొరేషన్, బాధ్యత వహించి చేపలు పట్టుకునే వారికి నష్టపరిహారం చెల్లించాలని, లేని యెడల మున్సిపల్ ఆఫీస్ కమిషనర్ కార్యాలయంలో చేపలు తెచ్చి వేసి నిరసన తెలు పుతామని ఆకుల సతీష్ హెచ్చరించారు

### ఆరోగ్యవంతమైన పురోగతే సమాజ పురోగతి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త** సమాజ అభ్యున్నతి మహిళ ఆర్థిక,సామాజిక ఎదుగుదలపైనే ఆధారపడి వుందని కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీకార్పొరేటర్, టిఆర్ఎస్ అధ్యక్షులు కె.ఎం.గౌరీష్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ వెంకటేశ్వరనగర్‌లో అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్‌ప్రైమరీ హెల్త్ సెంటర్ స్వస్థనారీ-శక్తిపరివార్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళల ఆరోగ్య పరిరక్షణకోసం ప్రత్యేకవైద్య శిభిరాన్ని నిర్వహించారు. మహిళల ఆర్థిక, ఆరోగ్య పరిరక్షణకోసం స్వ యంగా తమంత తామే ఎదిగి సమాజానికి ఆదర్శవంతంగా నిలవాలన్నారు. కుటుంబ పోషణ ఎంతముఖ్యమో కుటుంబం ఆర్థికంగా బలపడేందుకు ఆరోగ్యవంతమైన సమాజం కూడా అంతే ముఖ్యమన్నారు. యుపిహెచ్‌సి ఇంచార్జి ఆఫీ సర్ డాక్టర్.ఎన్.సౌందర్య, వెంకటేశ్వరనగర్ అధ్యక్షులు ఎస్. వి.మధుకర్‌రెడ్డి, ప్రతినిధులు భగవాన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సురేం దర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు కష్టపడి చదివితే అనుకున్నది సాధిస్తారు

**చార్మినార్,సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** బాల్యం నుంచి కష్టపడి చదివితే బాలికలు తప్పకుండ అనుకున్నది సాధిస్తార ని కామాటిపుర పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణ అన్నా రు.దూద్‌బౌలి ఆశ్రిత హోంలో జరిగిన పేరెంట్స్ సమావేశా నికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ స్వర్ణ మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలు ఉన్నత విద్య చదువు కోవటానికి సంపూర్ణంగా సహకరించాలని తెలిపారు.ప్రతీ విద్యార్థినీ క్రమశిక్షణతో చదువుకుని మంచి ఉద్యోగాన్ని సంపాదించుకోవాలని ఆమె తెలియజేశారు. అనంతరం బతుకమ్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ టిడిపి నాయకులు బి.శ్యామ్ సుందర్,ఆశ్రిత హోం ప్రోగ్రాం మేనేజర్ వి.పర్వతాలు,శ్రావణి,హోం పర్స నల్ ఇంఛార్జి శిరీష,సోషల్ మొబైలేజర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# రామ రామ ఉయ్యాలో ..

### అలిగిన బతుకమ్మను భక్తిశ్రద్ధలతో కొలిచిన మహిళలు గౌరమ్మ అలక తీరాలని ప్రార్థిస్తూ ఆటపాటలు



బతుకమ్మ సంబురాల్లో వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** తెలంగాణా సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని , ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో డీఆర్‌డీఏ, మెప్మా, ఉద్యానవన, శిశు సంక్షేమ శాఖ ల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మలతో బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గౌరీమాత పూజ నిర్వహించి బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఎ , డి డబ్ల్యు ఓ అధికారుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొని, మహిళా ఉద్యోగులు స్వయంగా బతుకమ్మల ు పేర్చి ఆయా శాఖల నుండి ఉద్యోగుల అందరితో కలిసి తీసుకొచ్చిన బతుకమ్మలతో పాటలు పాడుతూ సందడి చేసి కలెక్టరేట్‌కు ప్రత్యేక శోభ ను తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ బతుకమ్మల వద్దకు వెళ్లి మహిళలతో బతుకమ్మ ఆట ఆడి బతుకమ్మ ఉత్సవానికి మరింత ఊపు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతికే అందం మన బతుకమ్మ సంబరమని ఇలాంటి బతుకమ్మ పండుగ ను కలెక్టర్ కార్యాలయంలో ఇంత ఆనందంగా జరుపుకోవడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉద్యోగులు ఆనందంగా ఉత్సాహంగా పాల్గొని కలెక్టరేట్ కు కొత్త శోభ ను తీసుకువచ్చారని అన్నారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్ ,అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, అడిషనల్ డిఆర్డిఏ నరసింహులు, శిశుసంక్షేమ అధికారి కృష్ణవేణి, డీపీఆర్ఓ చెన్నమ్మ, డీపీఓ జయసుధ, డ్వాక్ర గ్రూప్ మహిళలు, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త:** తెలంగాణ సంస్కతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు పలుచోట్ల ఘనంగా సాగుతున్నాయి. ఆరోరోజైన శుక్రవారం అలిగిన బతుకమ్మగా గౌరమ్మను కొలిచారు. అమ్మవారు అలకతో ఉంటారని భక్తులు భావిస్తారు. ఆమె అలక తీరాలని ప్రార్థిస్తూ రామ రామ ఉయ్యాలో అంటూ.. ఆడిపాడారు. పోచారం మున్సిపల్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో కళాశాల సీఈవో ఎస్. నీలిమ బతుకమ్మలకు పూజలు చేశారు. విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడి వేడుకలు ప్రారంభించారు. కళాశాల మహిళా అధ్యాపకులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ విజయ్‌కుమార్, సీఎస్. విష్ణుమూర్తి, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ మహీపతి శ్రీనివాస్‌రావు, కో ఆర్డినేటర్ శిరిష, డీన్, చలపతి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సి. మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



అలియాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేస్తున్న కమిషనర్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ కె.కృష్ణారెడ్డి

**శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో**

శంకర్‌పల్లి : శంకర్‌పల్లి పరిధిలో పురపాలక సంఘం 14వ వార్డులోగల ఆడిటోరియం వద్ద శుక్రవారం మెప్మా ఆర్పీలు, మహిళలు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు రంగురంగు పూలతో బతుకమ్మలను అలంకరించుకొని ఆటపాటలతో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ.యోగేష్, మేనేజర్ వి.అంజన్ కుమార్, వినోద్ కుమార్, ప్రజా ప్రతినిధులు, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ఎస్‌కెపిఎల్‌వై 1 బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు

**అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ..**

**శామీర్‌పేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపాల్టీ కార్యాలయం వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపాల్టీ పరిధిలోని అలియాబాద్, లాల్‌గడిమలక్‌పేట్, మజీద్‌పూర్, మురహరిపల్లి, యాడారం, తుర్కపల్లి గ్రామాలకు చెందిన మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలను తెచ్చి బతుకమ్మలు చేసి మహిళలు ఆట ఆడారు. మహిళలు పాల్గొని తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింభించేలా బతుకమ్మ, దాండియా ఆటపాటలతో ఉత్సాహంగ పాల్గొని ఆడారు. బతుకమ్మలను అలంకరణలు చేసిన వాటికి బహుమతులను ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థాయిల్లో ఎంపికైన వారికి కమిషనర్ కె.చంద్రశేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ కె.చంద్రశేఖర్‌తో పాటు మాజీ సర్పంచు కె.కృష్ణారెడ్డి, అధికారులు శ్రీనివాస్, సిబ్బంది, పలువురు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ కలెక్టరేట్ వద్ద గెజిటెడ్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలు-సంబరాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పాల్గొన్నారు. మహిళా అధికారులు బతుకమ్మలను చేసి బతుకమ్మ ఆట, కోలాటం ఆటలు ఆడారు. మహిళా ఉద్యోగులు తెలంగాణ సాంప్రదాయంగ జరుపుకునే బతుకమ్మ పండుగను ఉత్సాహంగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాతో పాటు డిఆర్ఓ హరిప్రియ, జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు జి.వినోద్‌కుమార్, వైస్‌ప్రసిడెంట్ రవీందర్, విజయకుమారి, ఝాన్సీరాణి, సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేశ్, ఆనంద్, జాయింట్ సెక్రటరీ స్పోర్ట్సు అండ్ గేమ్స్ సెక్రటరీ శంకరయ్య, మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నెన్ని రూపాలో మాయమ్మ!

### వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు దుర్గమ్మ దర్శనానికి బారులు తీరుతున్న భక్తులు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 26, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవాలయంలో ఐదో రోజు శుక్రవారం అమ్మవారు భక్తులకు మహాంకాళికాదేవి అలంకరణతో దర్శనమిచ్చారు. శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆలయ నిర్వహకులు నవ చండీయాగం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ట్రస్టు సభ్యులు నాబోతు సిద్ధిరాములు గుప్తా, చెన్నమనేని వెంకటారావు, మోహన్‌రావు, పానుగంటి నర్సింహారావు, గాలి బిక్షపతి, వేణుగోపాల్ శర్మ, రాంమూర్తి, ఆలయ అర్చకులు కార్తీక్, కౌశిక్, వినీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీదేవి అలంకారంలో గడిమైసమ్మ**

**మేడ్చల్, సెప్టెంబర్ 26. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ ఆలయంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరిగాయి, ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మవారు శ్రీ లక్ష్మీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

**అందరికీ తల్లి దీవెనలుండాలి : ఎమ్మెల్యే మల్లారెడ్డి**

మేడ్చల్ పట్టణంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గడిమైసమ్మ దేవాలయం, కట్టమైసమ్మ దేవాలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలు, రైతులు సుఖశాంతులతో ఉండే విదంగా తల్లి దీవించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజమల్లారెడ్డి, నవీన్‌రెడ్డి, అమ్మవారి మాలదారకులు, భక్తులు పాల్గొన్నారు.

**కామేశ్వరీ అమ్మవారికి పూజలు..అన్నప్రసాద వితరణ**

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని రామగిరిపై కొలువైన ఉన్న శ్రీరామ కళ్యాణకామేశ్వరీ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు శివకుమార్‌శర్మ వారికి మంత్రోచ్చారణాల మధ్య ఆశీర్వచనం అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వారిని శాలువాలతో సన్మానించి ప్రసాదాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. నిర్వహకులు కేఎల్‌జీ ప్రసాద్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బొక్క సంగీతరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, కీసరగుట్ట మాజీ డైరెక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున ఎలాంటి నష్టం జరగకుండా అధికారుల ు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలె క్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శుక్రవారం జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి పరిగి , వికారాబాద్ మున్సిపల్ పరిదిలో పొంగిపొర్లుతున్న వాగు లు, వరదల ు క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల మూలంగా జిల్లా ను రెడ్ అలర్ట్‌గా గుర్తించడం జరిగిందని, ప్రజలు వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో రెండు రోజులపాటు భారీగా వర్షాలు కురిసే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అ నుకుంటేనే ఇండ్ల నుండి బయటకు రావాలని ప్రజలకు సూచించారు. పెద్ద పెద్ద భవనాల దగ్గర, చెట్ల దగ్గర పిడుగులు పడే ప్రమాదం ఉంటుందని ప్రజలు అట్టి ప్రాంతాల్లో ఉండకూడదని కలెక్టర్ తెలిపారు. పశువుల ు కాపాడుకునే దిశగా గ్రాసం నిమిత్తం బయటకు తీసుకు వెళ్ళవద్దని కలెక్టర్ సూచించారు. పెద్ద మొత్తంలో వాగులు, వంతెన వద్ద నీరు ఉప్పొంగితే అధికారులకు సమాచారం ఇస్తే తగు జాగ్రత్తలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో పాటు పరిగి, వికారాబాద్ మున్సిపల్ కమిషనర్‌లు జాకీర్ అహమ్మద్, పోలీస్ అధికారులు ఉన్నారు.

## గజలక్ష్మీ దేవిగా బల్కంపేట ఎల్లమ్మ

**సంజీవరెడ్డి నగర్,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** బల్కంపేట ఎల్లమ్మ ఆల యంలోని మూల విరాట్ అమ్మవారిని వివిధ రకా ల కరెన్సీ నోట్లు, నాణె ములతో అలంకరించగా అమ్మవారు గజ లక్ష్మి దేవిగా భక్తులక దర్శన మిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చన లలో పాల్గొని అనంతరం అమ్మవారి దర్శనం చేసు కున్నారు. అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకు మారి, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ కోట నీలిమతో పాటు ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ కోట నీలిమలకు అమ్మవారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి శాలువల తో సత్కరించిన ఆలయ సూపరిండెంట్ హైమావతి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్ చాలా ముఖ్యం

### అంగన్‌వాడీ నిర్వాహకులకు అదనపు కలెక్టర్ ఆదేశం

**శామీర్‌పేట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** శామీర్‌పేట, బొమ్మరాసిపేట్ గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా శుక్రవారం తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలలో అమలు చేస్తున్న పాఠశాల పూర్వ విద్య, పోషకాహార పంపిణీ, పిల్లల ఆరోగ్యపరిస్థితితులు, వయస్సు తగిన అభ్యాస కార్యక్రమాలు, పాఠ్యేతర కార్యక్రమాల నిర్వాహణపై సమగ్రంగ ఆమె సమీక్షించారు. పిల్లలకు ఆటలు, పాటలు, కథలు, అక్షరాభ్యాసం వంటి మార్గాల ద్వారా నేర్పుతున్న పద్ధతుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అంగన్‌వాడి టీచర్లు, సహాయకులు పిల్లల మనోభావాలను అర్థం చేసుకుని ప్రేమగా, శ్రద్ధగా బోధన అందిస్తున్న తీరును ఆమె ప్రశంచించారు. అదే విధంగా ఆయా కేంద్రాలలో వసతులను ఆమె పరిశీలించారు. కొన్ని చోట్ల చిన్న పాటి మరమ్మతు పనులు అవసరం ఉన్నందున మున్సిపల్ కమిషనర్‌కు వెంటనే చర్యలు తీసుకోవావలని ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల చుట్టు వాతావరణం పరిశుభ్రంగా ఉంచటం, నీటి సౌకర్యంను మెరుగు పర్చటం, మరుగుదొడ్ల నిర్వాహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. శామీర్‌పేట అంగన్‌వాడి కేంద్రంలో ఇటీవల ప్రారంభించిన గోడల పెయింటింగ్ పనులను ఆమె పరిశీలించారు. పిల్లలకు ఆకర్షణీయంగా శాస్త్రీయంగా పాఠ్య విషయాలను అందించేందుకు గోడలపై అలంకరణలు, గణితం, అక్షరాలు, ప్రాణులు, పండ్లు, వంటి అంశాలతో కూడిన పెయింటింగ్‌లు వేసే పని అభినందనీయమని అన్నారు. కేంద్రంలో పెయింటింగ్



అంగన్‌వాడీ పిల్లలతో ముచ్చటిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

రాతలు చదువుకు చిన్న పిల్లల్లో పాఠశాల పట్ల ఆసక్తి పెంచుతాయని అన్నారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాలు చిన్నారుల మానసిక, శారీరక అభివృద్ధికి బలమైన పునాదిగా ఉండాలన్నారు. పిల్లల భవిషత్‌ను దృష్టి ఉంచుకుని ప్రతి కేంద్రం వాతావరణం, బోధనా విధానం, పోషణ అంశాల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, స్థానిక అంగన్‌వాడి టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు. శామీర్‌పేట అంగన్‌వాడి కేంద్రం వద్ద డ్రైనేజీ సమస్య, రోడ్డు సమస్య ఉందని అధికారులు, మున్సిపల్ కమిషనర్ స్పందించి పరిష్కరించటం అవసరం ఉందన్నారు. అధికారులు అందరితో చర్చించి వారి అభ్యంతరాలను, సలహాలను కూడ వారు స్వీకరించారు.

## కోళ్ళ పరిశ్రమ స్థితిగతులపై సాంకేతిక సదస్సు

**అత్తాపూర్ సెప్టెంబరు26,ప్రభాతవార్త :** ఇండియన్ పౌల్ట్రీ సైన్స్ హైదరాబాద్ చాప్టర్ మరియు కోళ్ళ శాస్త్ర విభాగం, పశు వైద్య కళాశాల, రాజేంద్ర నగర్, పీవీ నరసింహారావు పశువైద్య యూనివర్సిటీ సంయుక్తంగా సాంకేతిక సదస్సును రాజేంద్రనగర్‌లోని పశువైద్య విశ్వ విద్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విశ్వవిద్యాలయం ఉపకులపతి జ్ఞానప్రకాష్ మరి య ఐసిఎఆర్‌డిపిఆర్ డైరెక్టర్ చట్టర్జీ, డీన్ ఉదయ్ కుమా ర్, అసోసియేట్ డీన్ డా మాధురి ,ఐ పిఈఎంఏ అధ్యక్షు లు ఉదసింగ్ భయన్‌లు హాజరై కోళ్ళ పరిశ్రమ ప్రస్తుత స్థితి గతులు మరియు ఏవియన్ ఇన్‌ఫ్లూయాంజా నివారణ చర్య లు చర్చించారు. ఈ కార్యక్రమంలో డా.హనుమంత్ రావు ,పశు వైద్య అధ్యపకులు, పీజీ,పీహెచ్‌డి విద్యార్థులు,డిపిఆర్ శాస్త్రవేత్తలు మరియు కోళ్ళ పరిశ్రను నిపుణులు, కోళ్ళ శాస్త్ర విభాగానికి చెందిన విద్యాపకులు పాల్గొన్నారు.

## హైడ్రా బాధితులకు అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే

**జీడిమెట్ల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** 125 గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్, గాలి పోచమ్మ బస్తీలలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పర్యటించి ఇటీవల హైడ్రా అధికారులు కూల్చి వేసిన ఇళ్లను, బాధితులను పరామర్శించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పేద వాళ్లు ఉంటున్న నివా సాలను, పండుగ పూట అధికారులు కూల్చివేయడం దారుణమన్నారు. ఈ కూల్చివేతలపై త్వరలోనే హైడ్రా కమిష నర్ రంగనాథ్‌ను కలిసి పూర్తి సమాచారం అందజేసి బాధితులకు అండగా ఉండి న్యాయం చేస్తామన్నారు.

## పాతబస్తీ సౌత్ సర్కిల్ ఎస్ఈగా శ్రీనివాస్

**చార్మినార్,సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** టిజిఎస్‌పిటిసిఎల్ సౌత్ సర్కిల్ నూతన ఎస్ఈగా టి.శ్రీనివాస్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నారాయణపేట జిల్లా విద్యుత్ డిఈగా విధులు నిర్వహించిన టి.శ్రీనివాస్ పదోన్నతిపై హైదరాబాద్ పాతబస్తీ సౌత్ సర్కిల్ సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీరుగా నియమితులయ్యారు. కాగా చార్మినార్ డిఈ శ్రీధర్,మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్,ఫలక్ నుమా ఏడిఈ రాజు, చార్మినార్ ఏడిఈ మక్సూద్ కొత్త సౌత్ సర్కిల్ ఎస్ఈ శ్రీనివాస్‌ను కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్న జర్నలిస్టులు సమాజాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు అని ఆయన ప్రశంసించారు. టి.డబ్ల్యూ.జె.ఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రతినిధులు, పలు ప్రజాప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొన్నారు. సభలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరగగా, భవిష్యత్‌లో జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వం దగ్గర మరింత బలంగా వాదనలు వినిపించాలని తీర్మానించారు.

## ఫస్ట్ జడ్‌పి ఫైట్

(మొదటి పేజీ తరువాయి)

పట్ల పెదవి విరిచినట్లు సమాచారం. స్థానికేతరులకే టిక్కెట్లు ఇచ్చే అవకాశాలూ లేకపోలేదు. మరోవైపు బీఆర్ఎస్, బీజేపీల్లో కూడా ఎన్నికలను అన్ని విధాలుగా ఎదుర్కొనే బీసీ అభ్యర్థుల కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

## రుణమాఫీ కోసం సిఎంతో చర్చిస్తా

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు మేలు చేసేవిధంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఘట్‌కేసర్ సొసైటీకి ఋణమాఫీ కోసం ప్రభుత్వం నుంచి దాదాపు రూ.8.50 కోట్ల నిధులు అవసరముంటాయని విడుదల చేయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఋణమాఫీ చేయించేందుకు తనవంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ విధానాల అమలు కోసం అసెంబ్లీ, పార్లమెంట్‌లో చట్టాలు చేస్తారు గానీ సక్రమంగా అమలు చేయాల్సిన అధికారులు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే రైతులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ఏడ్చిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని, వారిని ఇబ్బందులు గురి చేయకూడదని, ఆత్మహత్యలు ఇంకా జరగడం విచారకరమన్నారు. రైతులకు పంట ఋణాలు సకాలంలో రీషెడ్యూల్ చేయడం ద్వారా వారికి ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. సహకార సంఘం బలోపే తానికి అన్ని విభాగాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరముందన్నారు. ఈసమావేశంలో మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శ న్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ ఎండీ రాహుల్‌రాజ్, వైఎస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల దర్మారెడ్డి, జిల్లాల పోచిరెడ్డి, గోపు బాల్‌రాజ్‌యాదవ్, కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, వడిత్య మహేం దర్‌నాయక్, మేనేజర్ రత్న జయప్రకాష్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు కొంతం వెంకట్‌రెడ్డి, వేముల సంజీవగౌడ్, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, చిలుగూరి సాయిలు, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, మాజీ ఉపసర్పంచులు బొక్క సురేందర్‌రెడ్డి, ఎలసాని అయిలయ్యయాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త దరఖాస్తుల రుసుం రూ.3లక్షలు

(మొదటి పేజీ తరువాయి)

కోసం దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ 26వ తేదీన జారీ చేసినట్లు, దరఖాస్తులు చేసుకోవటానికి ప్రారంభించినట్లు తెలిపారు. కొత్త వైన్స్ షాపులు 1 డిసెంబరు 2025 నుంచి 30 నవంబరు 2027 వరకు లైసెన్స్ ఇవ్వటం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ రూ.3లక్షలకు రశీదు ఇవ్వటం అక్టోబరు 18వ తేదీతో ముగుస్తుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ స్థలం శ్రీపలాని కన్వెన్షన్ ఫీర్జాదిగూడ రోడ్ ఇందిరానగర్ కాలనీ, సాయినగర్‌లో స్వీకరించటం జరుగుతుందన్నారు. అదే విధంగా కమిషనర్ కార్యాలయం ప్రొహిబిషన్, ఎక్సైజ్ తెలంగాణ రాష్ట్రం ఆబ్కారిభవన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కాంప్లెక్స్ నాంపల్లి హైదరాబాద్ దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. అక్టోబరు 23న ఎంపిక కోసం లాట్ల డ్రా పలాని కన్వెన్షన్ ఫీర్జాదిగూడ ఇందిరానగర్‌లో ఉంటుందన్నారు. దరఖాస్తు వెంట 3 లక్షల రూపాయల డిడి చలాన్ సమర్పించాల్సి ఉంటుందని జిల్లా అధికారులు సూచించారు. వైన్స్‌ల ఏర్పాటుకు కేటగిరిలు కూడ ఖరారు చేసిన విధంగ దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది.

## చేవెళ్ల మున్సిపాల్టీకి మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

కోటి రూపాయలు, మల్కాపూర్‌లో సిసి రోడ్లకు 30 లక్షలు, పామెనలో సిసి రోడ్లకు 60 లక్షలు, చేవెళ్ల మండలం లక్ష్మీగూడ గ్రామంలో సిసి రోడ్డుకు 20 లక్షలు, స్ట్రీట్ లైట్లకు 5 లక్షలు, గుండాల గ్రామంలో సిసి రోడ్లకు 20 లక్షలు, స్ట్రీట్ లైట్లకు 5 లక్షలు, సాయిరెడ్డిగూడ గ్రామంలో స్ట్రీట్ లైట్లకు 5 లక్షలు, అల్లాడ గ్రామంలో సిసి రోడ్లకు 10 లక్షలు, స్ట్రీట్ లైట్లకు 5 లక్షలు, చన్‌వెళ్లి గ్రామంలో సిసి రోడ్లకు 30 లక్షలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి 10 లక్షలు, స్ట్రీట్ లైట్లకు 5 లక్షలు, గొల్లపల్లి గ్రామంలో సిసి రోడ్లకు 10 లక్షలు, స్ట్రీట్ లైట్లకు 5 లక్షలు, ధర్మసాగర్ గ్రామంలో సిసి రోడ్లకు 10 లక్షలు, స్ట్రీట్ లైట్లకు 5 లక్షలు, కుమ్మెర గ్రామంలో సిసి రోడ్లకు 10 లక్షలు, స్ట్రీట్ లైట్లకు 5 లక్షలు చొప్పున కేటాయించారు.

రావులపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్లు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్, ముడిమ్యాల గ్రామంలో 40 లక్షల నిధులతో సిసి రోడ్లు, 5 లక్షల నిధులతో స్ట్రీట్ లైట్స్‌ల పనులకు శంఖుస్థాపన చేశారన్నారు. దేవరంపల్లి గ్రామంలో సిసి రోడ్డుకు 20 లక్షలు, స్ట్రీట్ లైట్స్‌కు 5 లక్షలు, నాంచేరు గ్రామనికి పది లక్షలు సిసి రోడ్డుకు, 5 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు, ఇంద్రారెడ్డినగర్‌లో 10 లక్షలు సిసి రోడ్డుకు, కిష్టపురంలో 10 లక్షలు సిసి రోడ్డుకు, 5 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు,అలూరులో 50 లక్షలు సిసి రోడ్డుకు, 10 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు, తలారంలో 20 లక్షలు సిసి రోడ్లకు, 5 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు, తంగడ్‌పల్లిలో 5 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు, మడికట్టు గ్రామంలో 10 లక్షలు సిసి రోడ్డుకు, 5 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు కౌకుంట్ల గ్రామానికి సిసి రోడ్లకు 20 లక్షలు, 5 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు, అంతారం గ్రామంలో సిసి రోడ్లకు 40 లక్షలు, 10 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు, బస్తేపూర్ గ్రామంలో 10 లక్షలు సిసి రోడ్లకు 5 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు,న్యాలట గ్రామంలో 20 లక్షలు సిసి రోడ్లకు, 5 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు, కమ్మెట గ్రామంలో 60 లక్షలు సిసి రోడ్లకు, 5 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు, గొల్లగూడ గ్రామంలో 30 లక్షలు సిసి రోడ్లకు 5 లక్షలు స్ట్రీట్ లైట్స్‌కు నిధులు మంజూరు చేసి అయా పనులకు శంకుస్థాపన చేశారన్నారు.

రెండో విడతగా చేవెళ్ల మున్సిపాలీటికి మరో 15 కోట్ల రూపాయలను మంజూరు చేశారన్నారు. మంజూరైన 15 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని అధికారులను ఆదేశించారన్నారు. చేవెళ్ల మండలంలోని ప్రజలు సిసి రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నందున ప్రత్యేకంగా సిసి రోడ్లకు నిధులు చేసినందుకు ప్రజలు ఎంతగానో రుణపడి ఉన్నారన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు తీరుస్తున్నందున ప్రతి ఒక్కరు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను కన్పించే దేవుడు అని సంబోదిస్తున్నారన్నారు.

## వృక్ష పెంపకందారుల ఉత్సవం

**కొంపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** ధూలపల్లిలోని అటవీ జీవవైవిధ్య ప్రాంగణంలో శుక్రవారం వృక్ష పెంపకందారుల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అటవీ ఉత్పత్తుల ప్రాముఖ్యతను చర్చించడానికి రైతులు, శాస్త్రవేత్తలు ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ ఉత్సవం యొక్క ప్రధాన లక్ష్యం. స్థిరమైన అభివృద్ధి వైపు ముందుకు సాగడానికి అవసరమైన పద్ధతులను కూడా వా రు చర్చించారు. ఈ ఉత్సవంలో అటవీ ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఐ.ఎఫ్. బి ఫారెస్ట్ కాలేజ్ ములుగు, తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ ఇన్స్టిట్యూట్, అలాగే ట్రైబల్ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా స్టాళ్లను ఏర్పాటు చేశారు.

## ఐటి ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం ఇవ్వండి

**హైదరాబాద్,సెప్టెంబరు26, ప్రభాతవార్త :** భారీవర్షాల నేపథ్యంలో ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోమ్ ఇవ్వాలని సైబ రాబాద్ పోలీసులు ఐటి కంపెనీలకు విజ్ఞప్తి చేశారు. శుక్ర, శనివారాల్లో హైదరాబాద్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విష యం తెలిసిందే. శుక్ర,శనివారాల్లో హైదరాబాద్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తం గా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విష యం తెలిసిందే.



మదనంతాపూర్‌లో కూలిపోయిన ఇళ్లు

## భారీ వర్షానికి కూలిన ఇళ్లు

**పెద్దేముల్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** భారీ వర్షానికి ఇల్లు కూలిన సంఘటన పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. పెద్దేముల్ మండలంలోని మదనంతాపూర్ గ్రామానికి చెందిన నేనావత్ బాబు ఇళ్ళు గురువారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కూలిపోయింది. ఇప్పుడు తాము ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని భాధితుడు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు దయతలిచి తమకు ఆర్థిక సహాయం అందజేసి నూతన ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని బాధితుడు నేనావత్‌బాబు కొరుతున్నారు.



దోమ బాస్పల్లి రోడ్డుపై ప్రవహిస్తున్న వాగు

## పొంగిన వాగుతో ప్రయాణీకులకు అంతరాయం

**దోమ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** దోమ మండలములో ఎడతెరిపి లేకుండా కురిసిన బారి వర్షాలకు వాగులు రోడ్లపై ప్రవహించాయి. శుక్రవారం నాడు తెల్లవారుజామున నుండి ప్రారంభమైన వర్షం సాయంత్రంవరకు ఏకదాటిగా కురవడంతో ప్రజలు ఇళ్ళలోనే ఉండిపోయారు. ఉదయం నుండి వాగులు సామంత్రం వరకువాగులు దాటనివ్వక పోవడంతో ప్రజలు తమ గ్రామాలకు పరిమితమయ్యారు. గొడుగోనిపల్లి, బాస్పల్లి, మైలారంగ్రామాల మధ్యలో ఉన్న కుక్కలవాగు, పెద్ద వాగు రోడ్లపై ఉదృతంగా ప్రవహించడముతో పర్గి నుండి మహాబూబ్‌నగర్ వెళ్ళె ప్రయాణికులు ఉక్కడి వారు అక్కడే ఉండిపోయారు. దోమ పాలెపల్లి గ్రామాల మద్య ఉన్నవాగు, బాస్పల్లి దోమ గ్రామాల మద్య ఉన్నవాగు, గంజిపల్లిదిర్సంపల్లి వాగు రోడ్లపై బారిగా ప్రవహించడముతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అదికారులు ప్రజాప్రతినిదులు పరిశీలించి వాగుల దగ్గర ఉన్న రోడ్లకు బ్రిడ్జిలు కట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



నాగసమందర్ బ్రిడ్జి పై నుంచి ఉద్రిక్తంగా ప్రవహిస్తున్న నీరు

## ధారూర్‌లో దంచికొట్టిన వర్షం..

**ధారూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ధారూర్ మండలం వ్యాప్తంగా వర్షం దంచికొట్టింది. గురువారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. భారీ వర్షానికి కోటపల్లి ప్రాజెక్టు ,వాగులు, చెరువులు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో ధారూర్ నుండి నాగసమందర్, నాగారం నుంచి మైలారం, మోమిన్ కుర్ద్ నుంచి మోమిన్ కలాన్ గ్రామాల మధ్య తదితర గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పలుచోట్ల రోడ్లు ధ్వంసం అయ్యాయి. వాగులు చెరువులు ప్రవహించడంతో పత్తి ,వరి తదితర పంటలు దెబ్బతిన్నాయి. పొంగే వాగులు, బ్రిడ్జి, కుంటాల వద్ద పికెటింగ్ పెట్టించమని ఎస్ఐ సున్నం రాఘవేందర్ తెలి పారు. కురుస్తున్న భారీ వర్షానికి ఎవరుకూడా బయటకు రావద్దని

## రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

**వికారాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు, ఆమె ఆశయాల ు ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వె నుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్తలు )సుదీర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ప్రధాన పాత్ర పోషించారని, తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని కలిగించిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వీరనారీ చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, అదనపు కలెక్టర్ సుదీర్, డీఆర్ఓ మంగీ లాల్, బీసీ సంక్షేమ అధికారి మాధవ రెడ్డి, డీటీడీఓ కమలాకర్ రెడ్డి, శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిపిఆర్ఓ చెన్నమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్సిటీ డిగ్రీ, పీజీ ప్రవేశ గడువు పెంపు

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ, పీజీ కోర్సులు, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐఎస్సీ, డిప్లొమా కోర్సుల్లో 2025-26 సంవత్సా రినికగాను ప్రవేశ గడువు చివరి తేదిని పొడగించినట్లు విశ్వవిద్యాలయ వర్గాలు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులతోపాటు పీజీలో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ, ఎంబీఏ కోర్సులకు సంబంధించి రిజిస్ట్రేషన్, పరీక్ష రుసుం చెల్లింపునకు అక్టోబరు 10 వరకు పొడగించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు, ఆన్‌లైన్ లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రంలో లేదా విశ్వవిద్యాలయ సహాయ కేంద్రాలు 040-23680333 /444/555 టోల్ ఫ్రీ నంబర్ 18005990101లో సంప్రదించాలన్నారు.

## అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ అష్టైశ్వర్య భోగభాగ్యాలు లభించాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి

**నిజాంపేట్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త**

విజయదశమి మహోత్సవంలో భాగంగా ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు గజవాహనంలో అనుగ్రహించిందని, ఎవరైతే ఈ రోజు అమ్మవారిని



దర్శించుకుంటారో వారికి అష్టైశ్వర్య భోగభాగాలు కలుగుతాయని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నిజాంపేట్‌లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు అద్భుతమైనటువంటి కుబేర పాసుపతం చండీ హోమం నిర్వహించారు. ఈ హోమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని అమ్మవారిని ఆరాదించడం జరిగింది. ఓ పక్క ప్రసాదా లతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి అంగరంగ వైభవంగా జరుగుచున్నవి.



పూడూరు మండలం కడ్మూరు వద్ద పొంగి పొర్లుతున్న ఈసీ నది

# పోటెత్తిన పెద్దవాగు

### కడ్మూరు వద్ద రాకపోకలు బంద్
### మంచన్‌పల్లి వద్ద బ్రిడ్జిపైనా వాహనాలకు అంతరాయం
### పరివాహక ప్రాంతంలో నీట మునిగిన పంటలు



కంకల్‌లో వర్షం ధాటికి నీటమునిగిన పైర్లు

**పూడూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గురువారం రాత్రినుండి వికారాబాద్ జిల్లాలో ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామంవద్ద ఈసీనది (పెద్దవాగు) శుక్రవారం తెల్లవారుజామునుండి ఉగ్రరూపం దాల్చింది. దీంతో కడ్మూరు గ్రామ సమీపంనుండి ప్రవహించే ఈ నది (పెద్దవాగు)పై వంతెన లేకపోవడంతో వరద ఉధృతికి ఈ ప్రాంతం గుండా ప్రయాణించేవారి రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. నదివైపుకు గ్రామస్తులు వెళ్లకుండా అధికారులు అడ్డంగా భారీకేడ్లు, ముళ్లకంచెను ఏర్పాటు చేశారు. నది అవతలి పంటపొలాలకు రైతులు వెళ్లలేక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొలాలను చూడడానికి వెళ్లాలన్నా వయా మిట్టకంకల్, కుత్బుల్లాపూర్, మేడిపల్లికలాన్ నుండి సుమారు 8కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. రేగడి మామిడిపల్లి రైతుల పరిస్థితిఅంతే. వర్షం ఎడతెరిపి అయితేకాని నదిశాంతించే అవకాశంలేదని పలువురు ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. గత రాత్రినుండి ఉదయం వరకు ఎగువన పరిగి మండలం పరిధిలోని సయ్యద్‌పల్లి, చిట్యాల్, రాపోల, కాళపూర్, పోల్కంపల్లి, చిన్నమాదారం, పెద్ద మాదారం తదితర గ్రామాలలో కురిసిన భారీ వర్షానికి మంచన్‌పల్లివద్ద బ్రిడ్జిపైనుండి ఈసీ నది ప్రవహించడంతో మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పూడూరు మండలం పరిధిలోని కంకల్, మరియాపూర్, మాటుగూడ, పూడుగుర్తి, కడ్మూరు, చింతల్‌పల్లి, నిజాంపేట్ మేడిపల్లి, గట్టుపల్లి, తుర్క ఎన్కెపల్లి తదితర ప్రాంతాల్లో ఏకధాటిగా కురిసిన వర్షానికి ఈసీనది (పెద్దవాగు)లో ఒక్కసారిగా నీటి ఉధృతి పెరిగింది. దీంతో ఉగ్రరూపం దాల్చిన నది ఇరువైపుల ఉన్న పంట పొలాలమీదుగా వరదనీరు ప్రవహించింది. పంటపొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా గత రాత్రినుండి కురిసిన వర్షానికి పూడూరు, సోమన్‌గుర్తి, రాకంచెర్ల, దేవనోనిగూడ, కెరవెళ్లి, తిర్మలాపూర్, సిరిగాయపల్లి, పెద్ద ఉమ్మెంతాల్, మేడిపల్లి కలాన్, మేడికొండ, చెన్‌గోముల్, అంగడిచిట్టంపల్లి, కుత్బుల్లాపూర్, తదితర గ్రామాల్లోని సాకెరోనివాగు, బెండ్లవాగు, మొగిళ్లవాగు, పినాగు, ఒంపు ఒడ్క, మామిళ్లఒడ్క తదితర వాగులు, వంకలు పొంగి పొర్లాయి. ఆయా గ్రామాల్లో ఎడతెరిపిలేని వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లోని పొలాల్లో పంటలు నీటమునిగాయి. శుక్రవారం సాయంత్రం సమయంలోకూడా వర్షం కురుస్తూనే ఉంది.

# నాగారం వంతెన ధ్వంసం



చిట్లపల్లి, ఖాజాఅహ్మద్‌పల్లి వాగుపై వరద ఉధృతిని పరిశీలిస్తున్న

## నిలిచిపోయిన రాకపోకలు..

**కొడంగల్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. గతరాత్రి నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షాలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఓ మోస్తారు వర్షాలతో పంట పొలా ల్లోకి వర్షపు నీరు చేరుకోవడంతో పంటపొలాలు నీటిలో మునిగి పోయా యి. కొడంగల్ మండలంలోని చిట్లపల్లి, ఖాజాఅహ్మద్‌పల్లి మధ్యలో గల వాగు వంతెన పైనుంచి ఉధృతంగా నీరు ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే మండల పరిధిలోని అన్నారం, నాగారం గ్రామాల మధ్య గల వంతెన వర్షానికి ధ్వంసం కావడంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో నాగారం గ్రామ ప్రజలు రుద్రారం మీదుగా వెళ్లే పరిస్దితులు నెలకొన్నాయి. ఓ మోస్తారు వర్షాలతో వాగులు పొంగిపొర్లుతుండడంతో విషయం తెలుసుకున్న తహాశీల్దార్ దీపక్ శ్యాంసన్ రెవెన్యూ సిబ్బంది గిర్దావర్ రాఘవేందర్, టీ.గొపాల్‌తో కలిసి శుక్రవారం అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వంతెనపై నుంచి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అక్కడ బారికేడ్‌లు ఏర్పాటు చేసి ప్రజలు వంతెనపై నుంచి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇదిలావుండగా మండలంలోని పలు గ్రామాల్లో వర్షానికి రోడ్లు గుంతల మయంగా మారాయి. మరోపక్క వర్షాలతో పత్తి, కంది పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. పెట్టుబడులతో సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో వరుణదేవుడి ఆగ్రహంతో తీరని నష్టం వాటిల్లే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జనావాసాల మధ్య పరిశ్రమల వ్యర్థాలు

### అక్కడే దహనం చేస్తుండటంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న గిరిజనం
### చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



ధనసింగ్‌తండాలో రహదారి పక్కన వ్యర్థాలకు నిప్పంటించిన దృశ్యం

**నందిగామ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** నందిగామ మండల సిడితండ గ్రామపంచాయతీపరిధిలో ఉన్న ధన్సింగ్ తండా శివార్లో 44వ బైపాస్ జాతీయ రహదారి పక్కన రసాయన పూరితమైన వ్యర్థాలను పారబోసి నిప్పంటిస్తున్న పట్టించుకునే దిక్కే కరువైందని దన్సింగ్ తండాకు చెం దిన రవినాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టు పక్కల ఉన్న రసా యనిక బ్యాటరీ పరిశ్రమల నుండి తెచ్చిన వ్యర్థాలను పారబోసి నిప్పంటించడంతో పొగలు వ్యాపించి ఊపిరి సల్పకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. జనావాసాల మధ్య విచ్చలవిడిగా వ్యర్థాలను పారబోసి నిప్పంటిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులను పరిసర ప్రాంతాల ప్రజలు మొరపెట్టుకుంటున్నారు.



తట్టెపల్లి - తొరుమామిడి మార్గములో రొడ్డుపై పారుతున్న వరద నీరు

## చేలన్నీ చెరువులాయె...

**పెద్దేముల్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తుఫాన్ ప్రభావంతో గురువారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో పంట పొలాలు జలమయమైనాయి. అక్కడక్కడ పంటలు నీట మునిగి రైతులకు తీవ్ర నష్టంవాటిల్లే విధంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి, ఎటు చూసిన కాలువల గుండా, పంట పొలాల గుండా నీరు ఏరులై పారుతున్నాయి. ఇంకా రెండు, మూరురోజుల పాటు తుఫాన్ ప్రభావం ఉందని వార్తలు రావడంతో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నవాబుపేట్‌లో పంటలన్నీ పాయె..



ముత్తడి దాటి ప్రవహిస్తున్న నందివాగు ప్రాజెక్టు



వికారాబాద్ పట్టణంలో విరిగి పడిన చెట్టు

**వికారాబాద్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** వికారాబాద్ నియోజకవర్గంలో కుండపోత వాన కురిసింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ఎడతెరపి లేకుండా కురిసిన వానకు వాగులు వంకలు పొంగిపొర్లాయి. ధారూరు మండల పరిధిలోని కోటపల్లి ప్రాజెక్టుకు వరద నీరు అధికంగా వచ్చి చేరడంతో ముత్తడి దాటి ప్రవహించింది. దీంతో నాగసముందర్, ధారూరు మద్య రాకపోకలు స్థంభించాయి. మోమిన్‌పేట మండలంలో నందివాగు ప్రాజెక్టు అలుగు దాటి ప్రవహించడంతో అటు వైపు వెళ్ళేందుకు పలు గ్రామాల రాకపోకలు స్థంభించాయి. గొట్టిముక్కుల వాగు, మైలారం వాగు పొంగిపొర్లడంతో పలు గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివసాగర్ చెరువు అలుగు దాటి ప్రవహించడంతో ధన్నారం, వికారాబాద్ రాకపోకలు స్థంభించాయి. నవాబుపేట్ మండలంలో మూసీవాగు పొంగిపొర్లడంతో పరివాహకంగా ఉన్న పంట పొలాల్లో వరద నీరు ఉధృతంగా ప్రవహించి పంట పొలాలు దెబ్బతిన్నాయి. వికారాబాద్ పట్టణంలో భారీ వర్షం కురవడంతో పట్టణంలో భారీ వృక్షం విరిగిపడింది. ఈ సంఘటనలో ఒక ఆటో, రెండు వ్యాపార దుకాణాల డబ్బాలు ధ్వసం అయ్యాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు.



ధన్నారం-వికారాబాద్ రోడ్డులో శివసాగర్ అలుగు నీటి ప్రవాహ ఉధృతిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



మాట్లాడుతున్న పి.లక్ష్మారెడ్డి

## సొసైటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### రైతులకు ఎసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి పిలుపు

**పెద్దేముల్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ప్రజాసేవకే తన జీవితం అంకితమని మాజీ డిసిసిబి, ప్రస్తుత పిఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి పీఏసిఎస్‌లో నిర్వహించిన మహజన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టాల పాలు కావడం తాను చూడలేనని, వారి సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని అన్నారు. సొసైటిలో మెంబర్లుగా ఉన్న వారందరికి ఇన్సురేన్స్ చేసే విధంగా కృషిచేస్తానని అన్నారు. రైతు లేనిదే రాజ్యములేదని, తాను కూడా రైతు బిడ్డనేనని గుర్తుచేశారు. తట్టెపల్లి సొసైటి పరిధిలోనే కాకుండాపెద్దేముల్ సొసైటి పరిధిలోని రైతులకు కూడా రూ. 7,90 లక్షల పంట రుణాలు ఇచ్చామని అన్నారు.

సొసైటిలో మెంబర్ షిప్ పొందెందుకు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, రెండు ఫోటోలతో పాటు రూ. 500 చెల్లించాలని అన్నారు. సొసైటి అభివృద్ధిలో నడవాలంటే రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని అన్నారు. రైతులకు సరిపడా యూరియ తీసుకొచ్చేందుకు తనవంతు కృషిచేస్తానని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు. సొసైటి అభివృద్ధి చెందెందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రాజ మౌళి, వైస్‌చైర్మెన్ అంజయ్య, డైరెక్టర్లు ఉప్పరి మల్లేశం, జె.హన్మంతు, బి.రహీం, ఆర్,శంకర్, పి.శ్రీరామ్, సి.డిగంబర్. కె.సుక్కమ్మ, రైతులు నారాయన్‌గౌడ్, అంజయ్య, నర్సిమలు, ఏసప్ప, రాములు, సొసైటి సిబ్బంది రాములు, జగదీశ్వర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.